# సనాతన

# ధర్మము

**రచన**

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని**

**మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం**

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

# سناتن دھرم


| | | |
|---|---|---|
| పుస్తకము పేరు: | | సనాతన ధర్మము |
| కూర్పు | : | హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం |
| అనువాదము | : | హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ |
| ముద్రణ | : | 2022 |
| ప్రతులు | : | 250 |
| ముద్రణాలయం | : | ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్ |
| ప్రచురణ | : | నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా. |

| | |
|---|---|
| Name of Book | : **SANATHANA DHARMAMU (SANATHAN DHARM)** |
| Compiled By | : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam |
| First Edition | : 2022 |
| Copies | : 250 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**

**www.alislam.org**

**www.ahmadiyyamuslimjamaat.in**

# విషయ సూచిక



| క్ర.సం | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | IV |
| 2. | రచయిత ఫోటో | V |
| 3. | రచయిత పరిచయం | VI |
| 4. | పుస్తక పరిచయం | VII |
| 5. | ప్రథమ ఉర్దు టైటిల్ | X |
| 6. | ప్రథమ ఉర్దు టైటిల్ అనువాదము | XI |
| 7. | రచయిత ద్వారా ఉర్దు పద్యము | XII |
| 9. | ఉర్దు పద్యపు తెలుగు అనువాదము | XIII |
| 10. | నియోగ్ | 1 |
| 11. | ముగింపు | 13 |

# తొలి పలుకులు

హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము అల్లాహ్ తఆలా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను వాగ్దత్త మసీహ్, మహ్దీగా ప్రపంచ సంస్కరణ కొరకు పంపించాడు. కావున వారు (అ) ప్రపంచములో కొనసాగుతున్న విశ్వాసములు, ధర్మముల గురించి సరియైన మార్గదర్శనము చేశారు. ఇదే క్రమంలో సనాతన ధర్మము గురించి సైతం వారు ప్రజలకు పలు కీలకమైన సూచనలు చేశారు. ముగింపులో సత్యమైన ధర్మమును పరిశీలించుటకు మూడు మార్గములు సూచించారు.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదము తో ఈ పుస్తకమును తెలుగు భాషలో ప్రచురిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ కొందూరు రివ్యూ కమిటి అధ్యక్షులు, గౌ॥ ముహమ్మద్ అక్బర్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! ఈ పుస్తకము సత్యాన్వేషులందరికి ఆధ్యాత్మికంగా ప్రయోజనము కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాం

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనము లో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తకు మధ్య సంబంధమేర్పరచు అర్హత గల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు (అ) తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు

దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచ మంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటము లోని 216 కంటే అధిక దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు (అ) పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ అహ్మదియ్య సంస్థలో ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రముగా విధులు నిర్వహిస్తున్నారు.

# పుస్తక పరిచయం

## సనాతన ధర్మము

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

1903 మార్చి ఒకటవ తేదీన ఆర్యా ప్రతినిధి సభ పంజాబ్ లాహెూర్ అధ్యక్షులు పండిత్ రామ్ భజ్‌దత్ గారు "నసీమె దావత్" అనే పుస్తకములో నియోగ్ విషయము గురించి చదివి తమ ప్రసంగములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రస్తావిస్తు ఇట్లనిరి.

"వారు దీని గురించి నాతో సంభాషించినచో నియోగ్ చేయించుకోవడంలో దాగి వున్న ప్రయాజనముల గురించి మొత్తం నేను వారికి తెలియజేసేవాడిని."

(రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 467)

నియోగ్ గురించి ఒక బాధ్యతాయుతమైన ఆర్యా సామాజ్ నాయకుని ఈ అభిప్రాయము విని 1903 మార్చి 3వ తేదీన ఒక సంక్షిప్త పుస్తకము "సనాతన ధర్మము"ను ముద్రించిరి. నియోగ్ విషయమునకు విరుద్ధంగా స్వాభిమానము, మానవ సహజత్వము నకు వ్యతిరేకమని దాని దుష్ప్రయోజనములను ప్రస్తావించారు. ఇందులో సనాతన ధర్మమును ఈ క్రింది విధంగా ప్రశంసించారు.

"ఇచట నా కర్తవ్యములో భాగంగా సత్యమును బలపర్చుతు నేను చెప్పదలచిన విషయమేమనగా సనాతన ధర్మము వారి కొన్ని విషయములను విడిచిపెట్టినచో వారు ఆర్యా సమాజ్ ప్రజల కంటే వేలాది రెట్లు ఉత్తములు. మేము ఆది నుండి వున్నాము, మేము పుట్టించబడలేదు, అందుకే మేము దేవునికి సమానమని వారు

తమ దేవుణ్ణి అవమానపర్చరు. సిగ్గుపడాల్సినటువంటి నియోగ్ విషయమును వారు నమ్మరు. ఇస్లాంపై వారు పనికిమాలిన విమర్శలు చేయరు. ఎందుకనగా ఇస్లాంలోని విషయములు అందరిలో సంయుక్తమైనవని వారికి తెలుసు. వారిలో అధికులు అందరితో కలిసి మెలిసి వుంటారు. వారిలో ప్రమాదకర గర్వము, అహంకారము కనిపించదు.....గౌ॥ ఆర్యులలో కొందరైతే గర్వములో హద్దులు మీరినారు. పునాదులు లేని మొక్కలను పోలిన వారని వారి ఈ గర్వమే నిరూపిస్తుంది.''

(రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 474, 475)

వారింకా ఇట్లనిరి.

“సనాతన ధర్మము వారు గత అవతార పురుషులను మాత్రమే గౌరవించక ఈ కలియుగంలో కూడ ఒక చివరి అవతార పురుషుడు అవతరించునని కూడ వారు నిరీక్షిస్తున్నారు. అతడే భూమిని పాపములతో పవిత్రీకరించును. దేవుని సంకేతములను చూచి ఏదో ఒక కాలములో పవిత్ర స్వభావికులు దేవుని ఈ సంస్థను స్వీకరిస్తారనే విషయములో ఆశ్చర్యమేమి లేదు. ఎందుకనగా వారిలో మొండితనము, మూర్ఖత్వము చాలా తక్కువ వున్నది.''

(రూహాని ఖజాయిన్ సంపుటి 19: హాషియ పుట 475)

అనంతరం మత మార్పిడి గురించి “నసీమె దావత్” అనే పుస్తకములో ప్రస్తావించిన విషయములను సంక్షిప్తంగా ఇందులో ప్రస్తావించారు. కావున ఈ సంక్షిప్త పుస్తకమును “నసీమె దావత్” ముగింపు అని కూడ భావించవచ్చును.

ٹائیٹل بار اول

چونکہ اس رسالہ میں انصاف کی رو سے کسی قدر

سناتن دھرم کی مدد ہے اس لئے

اس کا نام

# سناتن دھرم

رکھا گیا

تصنیف لطیف حضرت مسیح موعود و مہدی مسعود امام الوقت

علیہ السلام میرزا غلام احمد صاحب قادیانی سلمہ اللہ الرحمان

۸ مارچ ۱۹۰۳ء


مطبع ضیاء الاسلام قادیان دار الامان میں باہتمام حافظ

حکیم فضل الدین صاحب کے چھپکر شائع ہوا

تعداد اشاعت ۲۰۰۰ بار اول

(ఉర్దు ప్రథమ టైటిల్ అనువాదము)
ఈ పుస్తకములో న్యాయబద్ధంగా సనాతన
ధర్మమును బలపర్చడం జరిగింది.
కనుక దీని పేరు

# సనాతన ధర్మము

అని పెట్టబడెను.

**రచన**

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని
ఈ కాలపు మసీహ్ మౌవూద్, మహ్దీ మస్‌వూద్
అలైహిస్సలాం

దివి: 1903 మార్చి 3
ముద్రణాలయము జియావుల్ ఇస్లాం ఖాదియాన్
దారుల్ అమాన్ నుండి హకీమ్ ఫజ్లుద్దీన్ గారి
ఆధ్వర్యములో ప్రచురించబడెను

# రచయిత ద్వారా ఉర్దూ పద్యము

اے آریہ سماج پھنسو مت عذاب میں — کیوں مبتلا ہو یارو خیالِ خراب میں
اے قوم آریہ ترے دل کو یہ کیا ہوا — تو جاگتی ہے یا تری باتیں ہیں خواب میں
کیا وہ خدا جو ہے تری جاں کا خدا نہیں — ایماں کی بو نہیں ترے ایسے جواب میں
گر عاشقوں کی روح نہیں اس کے ہاتھ سے — پھر غیر کے لئے ہیں وہ کیوں اضطراب میں
گر وہ الگ ہے ایسا کہ چھو بھی نہیں گیا — پھر کس نے لکھ دیا ہے وہ دل کی کتاب میں
جس سوز میں ہیں اس کے لئے عاشقوں کے دل — اتنا تو ہم نے سوز نہ دیکھا کباب میں
جامِ وصال دیتا ہے اس کو جو مر چکا — کچھ بھی نہیں ہے فرق یہاں شیخ وشاب میں
ملتا ہے وہ اُسی کو جو وہ خاک میں ملا — ظاہر کی قیل و قال بھلا کس حساب میں
ہوتا ہے وہ اُسی کا جو اُس کا ہی ہو گیا — ہے اُس کی گود میں جو گرا اُس جناب میں
پھولوں کو جا کے دیکھو اسی سے وہ آب ہے — چمکے اسی کا نور مہ و آفتاب☆ میں
خوبوں کے حسن میں بھی اُسی کا وہ نور ہے — کیا چیز حسن ہے وہی چمکا حجاب میں
اس کی طرف ہے ہاتھ ہر اک تارِ زلف کا — ہجراں سے اس کے رہتی ہے وہ پیچ وتاب میں
ہر چشم مست دیکھو اُسی کو دکھاتی ہے — ہر دل اُسی کے عشق سے ہے التہاب میں
جن مورکھوں کو کاموں پہ اس کے یقیں نہیں — پانی کو ڈھونڈتے ہیں عبث وہ سراب میں
قدرت سے اس قدیر کے انکار کرتے ہیں — بکتے ہیں جیسے غرق کوئی ہو شراب میں
دل میں نہیں کہ دیکھیں وہ اس پاک ذات کو — ڈرتے ہیں قوم سے کہ نہ پکڑیں عتاب میں

ہم کو تو اے عزیز دکھا اپنا وہ جمال
کب تک وہ مونہہ رہے گا حجاب ونقاب میں

---

☆ اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ[1]۔ خدا ہے نور زمین اور آسمان کا (آیت قرآن شریف)۔

---

[1] النُّور : ٣٦

# రచయిత ద్వారా ఉర్దు పద్యము

## (అనువాదము)

1. ఓ ఆర్యా సమాజ్ శిక్షలో చిక్కుకోకుము. మిత్రమా! దుష్ట ఆలోచనలో ఎందుకు పడి వున్నారు.

2. ఓ ఆర్యా జాతి! నీ మనసుకు ఏమైనది. నువ్వు మెలకువలో వున్నావా లేక నీ మాటలు స్వప్నములో వున్నాయా!

3. నీ ప్రాణానికి దేవుడు కాని దేవుడు వున్నాడా! ఇటువంటి నీ సమాధానములో విశ్వాస సువాసన లేదు.

4. దైవాభిమానుల ఆత్మ అతని (దేవుని) చేతిలో లేనప్పుడు అసంబద్ధ ఉనికి కొరకు వారు (మానవులు) ఎందుకు కలత చెందుతున్నారు.

5. అతడు విడిగా వున్నచో, అతణ్ణి ఎవరు తాకనప్పుడు హృదయ పుస్తకములో అతని గురించి ఎలా వ్రాయబడినది.

6. దైవాభిమానులు అతని కొరకు ఎంతటి ఉద్రేకములో వున్నారో అంతటి ఉద్రేకమును మేము కబాబ్‌లో చూడలేదు.

7. మరణించిన ప్రతి ఒక్కరికి అతడు దర్శనమిచ్చును. చిన్నా పెద్దా అనే వ్యత్యాసము అతని దగ్గర లేదు.

8. మట్టిలో కలిసిన వానికే అతడు కలుస్తాడు. నోటి మాటలు ఏ విధంగాను లెక్కించబడవు.

9. అతనికే అంకితమైన వ్యక్తికి అతను స్వంతమగును. అతని వడిలో పడిన వాడే అతని ఆస్థానములో స్థానము పొందును.

10. వెళ్లి పుష్పములను చూడండి. అతని వల్లనే నీరు గలదు. అతని కాంతియే సూర్య చంద్రాదులలో (1) ప్రకాశించును.

---

(1) اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ (అన్నూర్:18/36) అనగా భూమ్యాకాశముల జ్యోతి అల్లాహ్.

11. అందము గల వారి అందములో సైతం అతని జ్యోతియే వుంది. అందమెంతటిది. ముసుగులో కూడ అతడు ప్రకాశించును.
12. ప్రతి వస్తువుకు మూలము అతనే. అతని నుండి దూరమున్న ప్రతి ఒక్కటి ఆందోళనతో రగిలిపోతుంది.
13. ప్రేమానురాగములు గల ప్రతి నేత్రము అతనినే చూపించును. ప్రతి హృదయము అతని ప్రేమలోనే లీనమై వున్నది.
14. అతని పనుల గురించి నమ్మకము లేని మూర్ఖులు ఎడారి, ఎండమావులలో నీటిని అన్వేషిస్తున్నారు.
15. వారు ఆ సర్వశక్తివంతుని శక్తిని తిరస్కరిస్తున్నారు. మద్యపానములో మునిగిన వ్యక్తుల వలె మాట్లాడుతున్నారు.
16. ఆ పవిత్ర ఉనికి (దేవుని)తో భయపడు ఆలోచన మనసులో లేదు. కనుక ప్రజలు ఇబ్బందులకు గురి చేస్తారని సంకోచిస్తున్నారు.
17. కనుక ఓ మా ఆరాధ్యదైవమా! మాకు తన అందమును చూపిచుము. ఎప్పటి వరకు ముఖము ముసుగు, పరదాలో వుండును.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡم

# నియోగ్

సముచితంగా భావించిన వరకు నేను నా పుస్తకము 'నసీమె దావత్'లో నియోగ్ గురించి వ్రాశాను. ఒక సత్యాన్వేషకుని కొరకు అది చాలా వరకు సరిపోతుందని నాకు తెలుసు. కాని పండిత్ రామ్‌భజ్‌దత్ ఆర్య ధార్మిక సభ పంజాబ్ అధ్యక్షులు గారు ఆర్య సమాజ్ సభ ఖాదియాన్‌లో నా పుస్తకము 'నసీమె దావత్' చదివిన తర్వాత తమ చివరి ఉపన్యాసములో నా ప్రస్తావన చేసిన తర్వాత వారు నాతో ఈ విషయము గురించి సంభాషించినచో నియోగ్ ప్రయోజనములన్నిటిని నేను వారికి తెలిపేవాడినని చెప్పినట్లు నేను విన్నాను.

కావున నేను చాలా మర్యాదపూర్వకంగా మనవి చేయునది ఏమనగా మానవ పౌరుషం, మానవ పవిత్ర మనస్సాక్షి ఆశించిన విషయమును ఎంతో సదుద్దేశముతో నేను నా పుస్తకము 'నసీమె దావత్'లో ప్రస్తావించాను. దానితో నా ఉద్ధేశమేమనగా ఏదో చర్చ లేదా వాదన కాక కేవలం సానుభూతితో మాత్రమే ఒక హితబోధ చేశాను. ఈ విషయములో నేను ఒక్కణ్ణే కాదు వేలాది బుద్ధిమంతులైన హిందువులు, పవిత్ర ఖాల్సా మతస్థులైన సిక్కులు సైతం ఈ విషయమును భావ్యమని అస్సలు భావించలేదు. అనగా ఒక వివాహిత తన భర్త జీవించి వుండగానే మంచి వంశస్తురాలైన

మహిళ సంతాన ఆశ కొరకు మాత్రమే పర పురుషునితో సంభోగం చేయుట.

ఇక నియోగ్ లాభముల గురించి చర్చించుకొన్నచో పండిత్ గారి దృష్టిలో లాభములు అనగా నియోగ్ ద్వారా లభించే సంతానము కావచ్చును. ఇలా ఉచితంగా 11 మంది కుమారులు జన్మిస్తారు. ఇలా సంతానము కూడ పెరుగుతుంది. పండిత్ గారు దయచేసి ఆగ్రహానికి గురి కాకూడదు. ఇటువంటి సంతానము ఒక సత్యస్వభావికుని గర్వకారణము కాక అవమానమునకు కారణమగును. నా దృష్టిలో ఒక పతివ్రత జీవితాంతం సంతానము లేకుండా జీవించి మరణించును కాని పరపురుషునితో సంభోగం చేసి అక్రమ సంతానము అనే మచ్చను భరించుట తెలివికందని విషయము. సత్యము అనేది ఏదైనా వున్నచో పౌరుషం లేని ఆ దురదృష్టుని సంతానమని ఎలా భావించబడును. అతని ఇంద్రియము తో ఆ పిల్లలు పుట్టనే లేదు. వాస్తవానికి ఎవరి ఇంద్రియముతో వారు జన్మించారో వారి పిల్లలే అనబడును. ఇటువంటి స్త్రీ ఇలాంటి సంతానము పొందేకంటే ముందే మరణించినచో బాంగుండెడిది. ఇటువంటి సిగ్గులేని నియోగ్ లాంటి విషయములో పండిత్ రామ్‌భజ్‌దత్ గారు మొండితనముతో వ్యవహరించకూడదు. ఎందుకనగా ఈ విషయము మానవ లజ్జకు విరుద్ధమైనందున ఈ విషయమును ఆర్య సమాజ్ విషయముల నుండి తొలగించవలెను. ఈ విధంగా ఒక బహిరంగ కరపత్రము ముద్రించవలెను. వైవాహిక జీవితములో ఒక సద్బుద్ధి గల భర్త తన భార్య గురించి కలిగివుండే పౌరుషమును దయానంద్ జీవితాంతం వివాహము చేసుకోనందున గుర్తించలేక పోయారు. అందుకే వారు తీవ్ర తప్పిదానికి పాల్పడ్డారు. కనుక ఆర్య సమాజ్ తమ సూత్రముల నుండి దీనిని తొలగిస్తుంది.

దీనిపై చాలా మంది సంతకములు చేయవలెను. తద్వారా మరో విమర్శకునికి అవకాశము లభించకుండా అగును. లేనిచో నియోగ్ అనే సూత్రము వారి ధర్మము కొరకు ఒక రోగమని గుర్తుంచుకోవలెను. పతివ్రత స్త్రీలు నియోగ్ కొరకు సిద్ధపడుతారని నేను అంగీకరించలేను. దీనికి బలవంతము చేసినచో ఎవరో ఒక స్త్రీ విషము మ్రింగి ప్రాణాలర్పించుకొనుననే ఆందోళన నాకు కలుతుగుంది. ❁[1] ఓ మర్యాదస్తులారా! ఇతర విషయములు ఏవో జరిగినవి కాని ఈ ఆపదను మాత్రము తమ జాతి నుండి దూరము చేయండి. అనవసరంగా దీనిని వేదాలతో జోడించకండి. ఆర్య మత సత్య స్వభావము గల స్త్రీలు, పురుషులు దీనిని అంగీకరిస్తారని ఆశించకండి. హిందు మతములో దత్తత తీసుకునే ఆచారము నియోగ్ వల్లనే ఏర్పడినదని నేను భావిస్తున్నాను. అనగా పవిత్ర స్త్రీ, పురుషులు దీనిని ఒక దుష్టమైన ఆచారముగా భావించినప్పుడు దత్తత తీసుకోవడమును ప్రారంభించారు. సత్యస్వభావికులైన పురుషులు తమ భార్యలతో ఈ నిర్లజ్జ పద్ధతి అనగా నియోగ్‌ను ఆచరించుటకు ఇష్టపడలేదు. కావున వారు దత్తత తీసుకోవాలని కోరినారు. వాస్తవానికి దత్తత తీసుకోవడం కూడ ఒక రకమైన నాటకమే. కాని ఈ నిర్లజ్జ, అపవిత్ర ఆచారము కంటే ఎలాగైనా వేలాది రెట్లు ఉత్తమమైనదే. ఇదెంతటి అపవిత్ర పని అనగా నీచాతి నీచులకు కూడ తమ భార్యలతో ఇలా

---

❁ (1) ఆర్య మతస్తుల భార్యలకు తమ భర్తలతో ఇప్పటి వరకు ఎటువంటి సత్య సంబంధము వున్నదనగా తమ భర్తల చితిపై వారి ప్రక్కన సజీవంగా పడుకొని ప్రాణాలు సైతం అర్పిస్తారు. భర్త జీవించి వుండగా పర పురుషులతో సంభోగం చేస్తూ ఆనందపడుతున్న భార్య తన భర్తతో ఇంతటి గొప్ప ప్రేమ ఎలా కలిగి వుండును. ***సమాప్తం.***

చేయించాలని చెప్పినచో చంపుటకు లేదా చనిపోవుటకు సిద్ధమగుదురు. తమ కండ్లు మూసుకొని దయానంద్ మాటలను అంగీకరించిన ఆర్య సోదరుల పట్ల మాకు ఎందుకు విచారము కలుగదు. తుదకు సనాతన ధర్మము వారు కూడ మతపరంగా వారి సోదరులే. వారు ఆది నుండి వేదాలను పఠించడం లేదా! అటులైనచో వారెందుకు ఈ సిగ్గుమాలిన పద్ధతిని ఇష్టపడరు. విచారకరమైన విషయమేమనగా మీరు ఈ పద్ధతిని విడిచి పెట్టండని, ఇటువంటి పని తమ స్త్రీలతో చేయించకూడదని మంచితనముతో ఆర్య సోదరులకు చెప్పినప్పుడు వారు తిరిగి ఆగ్రహానికి గురవుతారు. ఆర్య ప్రజల పరిస్థితి చాలా ఆశ్చర్యము కలిగిస్తుంది. ఎందుకనగా వారికి ఈ పనిలో ఎలాంటి లజ్జ కలుగడం లేదు. గత కొద్ది రోజుల క్రితం కొందరు ఆర్యులను నేను నా ఇంటికి ఆహ్వానించితిని. వారిలో కిషన్ సింఘ్ నామము గల ఒక ఆర్య వ్యక్తి వుండెను అతడు బాబా నానక్ గారి అనుసరణ తో అసంతృప్తి చెంది ఇప్పుడు ఆర్యునిగా మారినాడు. ఆధ్యాత్మికత, పవిత్రత కలిగి తన దేవుని ప్రేమతో అతని హృదయము నిండి వున్న మహాత్ముణ్ణి వీడి ఇప్పుడు అనుక్షణం పండిత్ దయానంద్‌ను స్మరించడం మొదలు పెట్టాడు. అతని వెంట లాలా షరమ్‌పత్, లాలా మలావామల్ ఖాదియాన్ వాసులు కూడ వచ్చిరి. ఇంకా పండిత్ సోమ్‌రాజ్ ఆర్య సమాజ్ కార్యదర్శి కూడ వారితో కలిసి వచ్చిరి. ఇటులనే సనాతన ధర్మమునకు చెందిన మరికొందరు హిందువులు కూడ పాల్గొనిరి. అప్పుడు ఇటువంటి పనులు తమ స్త్రీలతో చేయించుట ప్రత్యేకంగా ఈ గ్రామములో సమంజసము కాదని నేను చాలా నచ్చ చెప్పాను. అప్పుడు అందరు మౌనము పాటించారు, పశ్చాత్తాపమునకు గురైరి. కాని ఈ పని

అభ్యంతరకరమైనది కాదని పండిత్ సోమ్‌రాజ్ బదులిచ్చిరి. కనుక ఒక నిండు సభలో తమ భార్య కొరకు ఇటువంటి అపవిత్ర పనిని ధర్మబద్ధంగా భావిస్తు నిస్సిగ్గుగా వ్యహరించాదని అక్కడ ఉపస్థితులై వున్న సనాతన ధర్మ ప్రజలందరు అచేతనంగా రామ్, రామ్ అని పలకడం మొదలు పెట్టారు. బదులుగా ఆర్య వ్యక్తులు తమ చద్దర్లలో తమ ముఖము దాచుకొని హాస్యించసాగిరి. ఈ పండిత్ గారు ఇటువంటి నిర్లజ్జ మాటలు మాట్లాడినప్పుడు అక్కడ సుమారు 30 మంది వరకు ప్రజలు సాక్షులుగా వుండిరి.

విచారకరమైన విషయమేమనగా గౌరవనీయ ఆర్యులు ఈ ఆచారమును దూరము చేయకుండా తిరిగి ఉద్రేకమునకు గురై ముస్లిములు **ముత్అ** చేయడం లేదా అని అంటారు. అనగా వివాహమాడిన స్త్రీలకు వారు విడాకులు ఇవ్వడం లేదా. నిత్యవసర పరిస్థితులలో విడాకులిచ్చు విషయము ప్రపంచమంతటా కొనసాగు తున్నది, భర్త బ్రతికి వుండగానే తమ భార్యతో ఇటువంటి పని చేయించుట అవివేకమని చాలా నచ్చచెప్పబడెను. సనాతన ధర్మ ప్రజలు మర్యాదస్తులు, స్వాభిమానము గల ప్రజలు అయినందున పశ్చాత్తాపముతో చనిపోతున్నారు. పాపము చేస్తున్నది వీరైతే పశ్చాత్తాపము వారు చెందుతున్నారు. ఒక వ్యక్తి వివాహము చేసుకొని తన భార్యకు విడాకులు ఇచ్చును లేదా విడాకులు ఇచ్చుటకు ఫలానా సమయములో విడాకులు ఇస్తానని ఒక గడువు అతడు నిర్ణయించును. కొందరు షియాలు దీనికి **ముత్అ** అని పేరు పెట్టారు. ఈ నికాహ్‌కు మీ పద్ధతికి ఎలాంటి పోలిక లేదు. ముందుగానే విడాకుల సమయము నిర్ణయించు నికాహ్ మా మతములో ధర్మబద్ధం కాదు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఇది నిషేధించ బడెను. అరబ్ ప్రజలలో ఇస్లాం కంటే ముందు ఇటువంటి

వివాహములు సంభవించేవి. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇది నివారించబడెను. పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించడంతో ఇవి నిషేధించ బడినవి. కొన్ని షియా వర్గములు వీటిని పాటిస్తున్నాయి. కాని వారు మూర్ఖత్వ ఆచారములో బంధీలైనారు. తమ తప్పును సమర్థించుకొనుటకు ఇతరుల తప్పులను చూపుట ఒక తెలివి మంతునికి తగదు. ఒక నేరస్తుడు మరొక నేరస్తునిని చూపి శిక్ష నుండి తప్పించుకోవచ్చునా. దైవ శాసనములో వివాహము చేసుకోవాలని స్పష్టమైన మార్గదర్శనము గలదు. నిర్ణీత గడువు తర్వాత నేను విడాకులు ఇస్తానని ముందస్తుగానే ఒప్పందము కుదుర్చుకునే వివాహ ప్రస్తావన అందులో లేదు. విడాకుల గురించి విమర్శించుట సమంజసము కాదు. ఎందుకనగా విడాకులు అనే అంశమును వ్యతిరేకించే వర్గము ప్రపంచములో ఏదియును లేదు. ఏదో ఒక కారణంగా కొన్ని సార్లు విడాకులు అనివార్యమవుతుంది. ఇటువంటి నిర్లజ్జ పని చేయకూడదని గౌవరనీయ ఆర్యులకు చెప్పబడి నప్పుడు తప్పించుకొనుటకు ముస్లిములలో కూడ విడాకుల ఆచారము వున్నదని అంటారు. ఓ గౌరవనీయులారా! ఈ ఆచారము లేని ధర్మము ఏది. భార్యాభర్తల మధ్య తీవ్ర మనస్పర్థలు సంభవించినప్పుడు విడాకులు తప్ప మరే మార్గము వుండదు. కనుక మీరు ఇటువంటి మాటలు మాట్లాడక నియోగ్‌ను విడిచి పెట్టుట మంచిది. నియోగ్‌లో చాలా ప్రయోజనాలు, జ్ఞానములు వున్నాయని వాదించుటలో లాభము లేదు. ఓ గౌరవనీయులారా! కనీసం తావూన్ (మహమ్మారి) వ్యాధి ముదురుతున్న ఈ రోజులలో నైనా ఈ ఆచారమును విడిచి పెట్టండి. లేనిచో ఇటువంటి పనుల వలన ఈ వ్యాధి మరింత వ్యాపించే అవకాశమున్నది. విచారము! నియోగ్ అనే ఈ ఆచారము వలన పశ్చాత్తాపపడే బదులు పైగా

గౌరవనీయ ఆర్యులు దూషణలకు దిగుతున్నారు. సత్య స్వభావికులైన కొందరు గౌ॥ ఆర్యులు ఖాదియాన్‌లో జరిగిన వీరి సభ సందర్భమున స్వయంగా నా వద్దకు వచ్చి ఈ సభలో చాలా దుర్భాషలాడిన విషయమును అంగీకరిస్తు నాకు తెలిపినారు. ప్రత్యేకంగా ఒక వ్యక్తి గురించి అతడు అతి దూషణలకు దిగుతు దుర్భాషలాడినట్లు గౌరవనీయ ఆర్యులు తెలిపినారు.

అనాలోచితంగా విమర్శించుట, హేళనలతో సభను అలంకరించుకొనుట, వేషధారుల వలె నవ్వులాటకు పాల్పడుట ధర్మము అనబడదని స్పష్టమగుతుంది. ఇలా ఏదియును ధర్మము అనబడదు. ఒక వర్గము ప్రచురించిన సూత్రములను విమర్శించుట పుణ్యాత్ములైన ప్రజల ఉత్తమ పద్ధతి కావచ్చును. కాని ఏదేని ఒక ధర్మ ఆకాశపు గ్రంథము గురించి పూర్తి అవగాహన, మొత్తం నిదర్శనములు తెలియనంత వరకు విమర్శించకూడదు. ఉదా॥ నియోగ్ విషయమే వున్నది. భర్త జీవించి వుండగానే అతని భార్య ఒక్కసారి కాదు రెండు సార్లు కాదు పన్నెండు, పదమూడు సంవత్సరములు అనగా పదకొండు మంది సంతానము కలుగనంత వరకు పరపురుషునితో సంభోగించుట మానవ స్వభావము ఈ నిర్లజ్జతను అంగీకరించదనుటలో సందేహం లేదు. ప్రతి సత్య స్వభావికుడు దీని నుండి దూరము పారిపోవును. వాస్తవానికి దీనిని మించిన మరొక సిగ్గుమాలిన పని లేదు. తాను బ్రతికి వుండగా ఈ విషయమును తన భార్య ఇలాంటి పరిస్థితులకు దిగజారుటను లజ్జత గల ఒక వ్యక్తి ఇష్టపడడు. కాని నిష్టాపరత కొరకు స్థాపించబడిన మన జమాఅత్ ఇది వేదాల బోధ అని భావించకూడదని గట్టిగా గర్తుంచుకోవలెను. ఇది వేదాల బోధ కాదనే నా అభిప్రాయము. ఒక పద్యము లేదా ఒక సూక్తికి ఇరవై

(20) అర్థములు, భావాలు కావచ్చునని నాకు బాగా తెలుసు. కనుక ఇటువంటి సందర్భములో ఒక దుష్టుడు చెడు అర్థము భావించవచ్చును. కాని సత్యస్వభావికుడు సత్యమైన అర్థము చేయును. ఇలాగే తమ స్వార్థపూరిత లక్ష్యముల కొరకు తమ జాతిలో దుష్టత్వములను వ్యాపింపజేయాలని ఆశించు వారు కూడ కొందరు వ్యక్తులు వుంటారు. అందుకు సాకులు వెతుకుతు ఏదేని జాతి ఆకాశ గ్రంథముగా భావిస్తున్న దాని ఒక పద్యము లేదా సూక్తిని ప్రవేశపెట్టుతారు. ఈ విధంగా అమాయకులను నాశనం చేస్తారు. ఇలాంటి పద్ధతులు చైతన్యము, ధర్మబద్ధతకు విరుద్ధమైనవి. కావున మన జమాఅత్ సభ్యులు ఇటువంటి పద్ధతుల నుండి దూరముండవలెను. దాదాపు అన్ని జాతులలో కొనసాగుతున్న ఇటువంటి విషయములను విమర్శించుట పూర్తిగా మూర్ఖత్వము, అసూయ అనబడును. గౌరవనీయులైన ఆర్యులు దీనినే ప్రదర్శిస్తున్నారు. ఉదా॥ వివాహములు చేసుకొనుట అనంతరం ఏదో అవసరము పడగా విడాకులు ఇచ్చుట లేదా అన్ని జాతులలో సమానంగా కొనసాగుతున్న విషయములను విమర్శించుట ఒక సత్యమూర్తికి తగదు. ఎందుకనగా ఇవి ప్రతి జాతిలో చలామణి అవుతున్నవి. వాస్తవముగా రెండు విషయములే విమర్శించదగ్గవి. **మొదటి విషయము:** ఆత్మలు, శరీరములు అనగా ప్రాణము, ప్రపంచము దేవుని సృష్టి కాదు. అనగా వీటిని దేవుడు పుట్టించ లేదు. దేవుని వలె ఇవి ఆది నుండి వున్నాయి, తమ ఉనికికి తామే కారకులు. **ద్వితీయ విషయము:** సిగ్గుమాలిన పద్ధతి నియోగ్. ఈ విమర్శ వేదాలపై పడక దయానంద్‌పై పడును. అతడే ఈ సూత్రమును ప్రచురించెను. జాగరూకతను మించి అనవసరంగా ఎలాంటి విషయము మాట్లాడకూడదని మన జమాఅత్ గుర్తుంచు

కోవలెను. గౌరవనీయ ఆర్యులలో ముక్కు మీదనే కోపం వున్నట్లు మాట్లాడేవారు చాలా మంది వున్న విషయము వాస్తవమే. విమర్శించే టప్పుడు ఈ విమర్శ గురించి తమకు ఎంత వరకు అవగాహన వుందో చూడరు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతారు. ఎందుకనగా అవహేళన, అవమానించుట వారి ఉద్ధేశము. కొందరు దైవ గ్రంథమును నామమాత్రముగా చూచి మొత్తం అర్థము చేసుకోక ముందే తక్షణమే విమర్శిస్తారు. దైవ గ్రంథములో అనేక చోట్ల సూచనప్రాయముగా వుండును. అనేక చోట్ల పరమార్థముండును. మరి కొన్ని చోట్ల వాస్తవమును చూపు లక్ష్యముండును. కనుక పూర్తి అవగాహన లేకుండా తమ మనస్సు నిష్కల్మషముగా లేనప్పుడు విమర్శించుట మూర్ఖత్వమగును. దేవునితో కలిసినవారే దేవుని గ్రంథమును సరియైన రీతిలో అర్థము చేసుకోగలరు. మొత్తం ప్రాపంచిక మలినములో లీనమైవుండగా, కను చూపు కోల్పోయి, హృదయము అపవిత్రమై వున్న ఒక వ్యక్తి తన ఈ స్థితిలో దైవ గ్రంథమును ఏ విధంగా విమర్శించగలడు. ప్రథమంగా తన హృదయమును పవిత్రముగా మార్చుకోవలెను, తుచ్ఛ కోరికల నుండి తమను తాము దూరము చేసుకొన్న తర్వాత విమర్శించ వలెను. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు వ్రాసి వున్నది. وَمَنْ كَانَ فِيْ هٰذِهٖٓ اَعْمٰى فَهُوَ فِي الْاٰخِرَةِ اَعْمٰى (బనీ ఇస్రాయీల్:17/73) అనగా ఈ ఇహలోకములో అంధునిగా వున్న వాడు పరలోకములో కూడ అంధునిగా వుండును. దైవ గ్రంథ ఉద్ధేశము తెలియనటువంటి విమర్శకుడు ఇట్లు విమర్శించును. చూడండి! ముస్లిముల మతములో అంధునికి మోక్షము లేదు. నిస్సహాయ అంధుని పొరపాటేమిటి! కాని అసూయను విడిచిపెట్టి శ్రద్ధతో పవిత్ర ఖుర్ఆన్‌ను చదివిన వ్యక్తి ఇచట కండ్లు లేని అంధులు

కాక హృదయము (విశ్వాసము) పరంగా అంధులని అర్థము చేసుకొనును. ఈ సూక్తి ఉద్ధేశమేమనగా ఇహలోకములో దైవ దర్శనము లభించని వ్యక్తికి పరలోకములో కూడ దర్శనము లభించదు. ఈ రకంగా దైవ గ్రంథములో వందలాది సూక్తులు పరమార్థప్రాయంగా, సూచనప్రాయంగా వున్నాయి. మానసికంగా ఉద్రేకము గల వ్యక్తి వెంటనే అన్నిటిని విమర్శించును. నేను అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుతున్నాను. దైవ గ్రంథమును అర్థము చేసుకొనుటకు ప్రథమంగా హృదయమును మానసిక ఉద్రేకముతో పవిత్రముగా చేసుకోవలెను. అప్పుడు దేవుని తరపున హృదయ పూర్వక కాంతి లభించును. అంతర జ్యోతి లేనిదే నిజమైన వాస్తవము కనిపించదు. అందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు ఉపదేశించెను. لَا يَمَسُّهٗٓ اِلَّا الْمُطَهَّرُوْنَ (అల్ వాఖిఅహ్:56/80) అనగా ఇది పవిత్ర ఖుర్‌ఆన్. ఎవరైనా సరే పవిత్రులు కానంత వరకు దీని జ్ఞానములను పొందలేరు. నేను యువకునిగా వుంటిని, ఇప్పుడు వృద్ధాప్యమునకు చేరుకున్నాను. నేను ప్రాపంచిక పనులలో నిమగ్నము కాలేదని, ధార్మిక సేవలలో సదా నాకు ఆసక్తి వుండెనని ప్రజలు కోరినచో సాక్ష్యమివ్వగలరు. పవిత్ర ఖుర్‌ఆన్ నామము గల ఈ గ్రంథమును నేను గొప్ప స్థాయిలో పవిత్రముగా, ఆధ్యాత్మిక వివేకముతో నిండి వున్నట్లు పొందినాను. అది ఒక మానవుణ్ణి దేవునిగా కీర్తించదు, ఆత్మలు, శరీరములను అతని పుట్టుక కావని అతణ్ణి అగౌరవపరచ్చదు, నిందించదు. ఏ శుభము కొరకు ధర్మమును స్వీకరిస్తారో దానిని తుదకు ఈ గ్రంథము మానవ హృదయముపై అవతరింపజేయును. దేవుని అనుగ్రహములు అతనికి అందించును. కావున మేము కాంతి పొందిన తర్వాత అంధకారములోకి వెళ్లగలము, నేత్రములు

పొందిన పిదప ఎలా అంధులం కాగలము.

సత్యమును బలపర్చుట నా కర్తవ్యమైనందున మాత్రమే ఇచట నేను ఇట్లు చెప్పవలసి వస్తుంది. సనాతన ధర్మము వారి కొన్ని విషయములను ప్రక్కకు పెట్టినచో ఆర్య సమాజీల కంటే వేలాది రెట్లు వారు ఉత్తములుగా వున్నారు. మేము పుట్టించబడలేదు, మేము ఆది నుండి ఉన్నందున పరమేశ్వరునికి సమానమని వారు దేవుణ్ణి అవమానపర్చరు. ఇలాగే నియోగ్ వంటి నిర్లజ్జ విషయము ను వారు విశ్వసించరు. వారు ఇస్లాంపై వ్యర్థమైన విమర్శలు చేయరు. ఎందుకనగా ఇస్లాం విషయములు అన్ని జాతులలో సమానంగా వున్నాయని వారికి తెలుసు. వారిలో అధికులు మంచి గా కలిసి మెలిసి వుంటారు. వారిలో ప్రమాదకరమైన గర్వము, అహంకారము లేదు. మేము విగ్రహములను పూజించమని, అవతారులను విశ్వసించమని గౌరవనీయ ఆర్యులు గర్వపడ కూడదు. ఎందుకనగా సనాతన ధర్మ జోగులు కూడ మతములోని గొప్ప స్థాయికి చేరివున్నారు. వారు కూడ విగ్రహములను పూజించరు. అవతారుల విషయము ఏమనగా వాస్తవానికి సంస్కృత భాషలో సందేశహరులను, ప్రవక్తలను అవతారులు అని అంటారు. వారిలో పరమేశ్వరుని కాంతి అవతరించును. కావున అవతారులను పూజించవలెనని సనాతన ధర్మ సూత్రము కాదు. కాని వారు అవతారులను చాలా పవిత్రులుగా భావిస్తారు, వారిని గౌరవిస్తారు, వారిని ఆదరిస్తారు. ❁[2] యదార్థమేమనగా

❁(2) పుణ్యాత్ములను ఆదరించుట విశ్వాసుని కర్తవ్యము. సత్సంగ నిబంధన దీనికి అనివార్యము. సనాతన ధర్మము వారు గత అవతారులను మాత్రమే ప్రేమించరు భూభాగమును పాపరహితముగా చేయు కలియుగములో అవతరించే చివరి అవతారుని రాకకు కూడ →

నేను కొన్ని ఆర్య సమాజీల కరపత్రములు, పత్రికలలో వారిలోని కొందరు గర్వితులు అవతారులను అవమానపర్చినట్లు, అమర్యాదగా వ్రాసినట్లు చూశాను. ఇది బుద్ధిమంతుల పని కాదు. నిజమైన విషయమేమనగా గౌరవనీయ కొందరు ఆర్యులు గర్వములో చాలా పెరిగిపోయారు. వారు పునాదులు లేని మొక్కలని ఇదే గర్వము నిరూపిస్తుంది. ఆధ్యాత్మికత వైపు ఈ జాతికి శ్రద్ధ లేదు. గర్వములు, అతిక తెలివితో ధర్మము లభించదు. ధర్మము ఒక మృత్యువును కోరును. దాని తర్వాత ఒక సజీవ ఆత్మ లభించును. గౌరవనీయ ఆర్యులలోని పేలుడు పదార్థ స్వభావికులైన సభ్యులు ఖాదియాన్ సభలో ధర్మము గురించి అవగాహన లేకున్నను ఇస్లాంను దూషించిరి. ❁(3) ఇందులో వారు సదుద్దేశము కలిగి వున్నచో ఇస్లాం గురించి మాకు ఫలానా అభ్యంతరము గలదని నాకు

---

నిరీక్షిస్తున్నారు. దైవ సంకేతములను చూచి సత్యవంతులు ఈ దైవ ఆకాశ సంస్థను స్వీకరిస్తారనే విషయములో ఆశ్చర్యము లేదు. ఎందుకనగా వారిలో మొండితనము, అనవసర పట్టింపు లేదు. ***సమాప్తం***.

---

❁(3) వీరు ఇస్లాంను దూషించడమే కాక సనాతన ధర్మ పవిత్ర సూత్రములను కూడ చాలా నిందించిరి. సనాతన ధర్మ అమాయక హిందువుల హృదయములను గాయపర్చిరి. తమ అలవాటు ప్రకారము క్రైస్తవ మతం పైన సైతం అనుచిత దాడి చేసిరి. దాడి చేస్తున్నప్పుడు హద్దులు మీరడమే షైతాన్ అలవాటు. హజ్రత్ ఈసా దేవుడు కాదనే విషయము వాస్తవమే. కాని అతడు దేవుని ప్రియమైన సందేశహరుడు, ప్రవక్తగా తప్పకుండా వుండెను. ఇలాగే సత్యమేమనగా శ్రీ రామ చంద్రుడు, శ్రీ కృష్ణుడు కూడ పరమేశ్వరులు కాదు. కాని వారిద్దరు దైవ మిత్రులు, అవతారులనుటలో ఏమాత్రం సందేహం లేదు. దేవుని కాంతివంతమైన మహిమ వారిపై అవతరించినందున వారు అవతారులు అనబడిరి. ***సమాప్తం***.

వ్రాసేవారు. వారి ఇటువంటి సభలలో నేను పాల్గొనే అవకాశము లేకపోయినను వారి సందేహాలకు చాలా మృదువుతో విజ్ఞాన వంతమైన ఉపన్యాసముతో సమాధానము ఇచ్చి వారిని సంతృప్తి పరిచేవాడిని. కాని వారు ఖాదియాన్‌కు వచ్చినట్లే వచ్చి తిరిగి వెళ్లిపోయారు. దూషణలు, తిట్ల పురాణము నెత్తిన పెట్టుకొని వెళ్లిపోయిరి. అయినను నేను కొద్ది రోజులలోనే 'నసీమె దావత్' రచించి వారిని ఆహ్వానించివుంటిని. వారిలో ఒక్కరికి అర్థమైనను నాకు ప్రతిఫలము లభించును.

# ముగింపు

నేను 'నసీమె దావత్' పుస్తకములో ఇట్లు పేర్కొన్నాను. ప్రతి ధర్మము మూడు రకాలుగా పరిశీలించబడును. **మొదటిది:** దేవుని గురించి అది ఏమి వ్రాసినది. విచారమేమనగా ఆర్య సమాజ్ సూత్రములు పరమేశ్వరుణ్ణి ప్రపంచములో వున్న వస్తువులన్నిటికి మూలమని నిర్ణయించవు. ప్రతి వస్తువును పరమేశ్వరుని వలె ఆది నుండి తమంతట తామే వున్నాయని నమ్ముతారు. ఆ వస్తువుల పరమేశ్వరుడు వాటిని గాని వాటి శక్తులను గాని పుట్టించలేదని విశ్వసిస్తారు. కావున ఆర్య సమాజ్ పరమేశ్వరుడు అసలు పరమేశ్వరుడే కాదని స్పష్టమైనది. లేనిచో వస్తువులన్నిటి ఆరంభమునకు అతడే మూలము అయ్యేవాడు. అతడు పరమేశ్వరుడైనను ఇతర వస్తువులన్ని తామంతట అవే పుట్టుట ఎలా సాధ్యమగును. అతను పుట్టించని వస్తువు అతనిది ఎలా అగును. అతని దురాక్రమణకు ఏదైనా కారణము గా॥

ఆర్యులు చూడగలరా? పరమేశ్వరుడు పుట్టించని వస్తువులపై అధికారము చెలాయించుట దౌర్జన్యమగును. గౌరవనీయ ఆర్యులు సనాతన ధర్మ ప్రజలపై విగ్రహారాధాన ఆరోపణ చేస్తారు. కాని వారీ ఈ విశ్వాసము వలన వారే ఆరోపణకు ఎక్కువ అర్హులు. ఎందుకనగా విగ్రహారాధకులు తమ విగ్రహములను, దేవతలను వాటంతట అవే వున్నట్లు విశ్వసించరు. పరమేశ్వరుడు తమ దేవతలకు, అవతారులకు అద్భుత శక్తులను ప్రసాదించెనని, తద్వారా వారు ప్రజల అవసరాలను తీర్చుతారని మాత్రమే నమ్ముతారు. వాస్తవానికి ఇది పొరపాటే. అవసరాలను తీర్చువాడు కేవలం ఒక్కడే అనగా దేవుడు. అతనినే పరమేశ్వరుడు అని అంటారు. సర్వమును వీడి హృదయపూర్వకంగా తన దేవుని విధేయత వహించిన వాడే ఇహ పరలోకములో గౌరవము పొందును, శుభము అతనికే లభించును. నువ్వు నా వాడివైనచో మొత్తం ప్రపంచం నీదే అగునని అనుక్షణం ఆ పవిత్ర పరమేశ్వరుని వద్ద నుండి వినిపించును. దీనినే మేము అనుభవించాము, ఇందుకు మేము సాక్షులము. ఎవరైతే అతని ప్రేమలో లీనమై, అతని ప్రేమ అగ్నిలో దహనమైతాడో అతడు ఒక నూతన ఉనికిని పొందుతాడు. అతడు అగ్నిలో ప్రవేశించినప్పుడు భూమ్యాకాశములోని ప్రజలు ప్రార్థించే వస్తువులన్ని అతని సేవకై సేవకులుగా మారుతాయి. సనాతన ధర్మ ప్రజలు తమ లాంటి వస్తువులను కోరికలు తీర్చాలని అడుగుతారు, సజీవంగా వున్న, ప్రకాశిస్తున్న కాంతి దూరములో కాదు వారు ముందే వున్నది, స్వయం చెక్కిన శిల్పముల కంటే చాలా సమీపములో వున్నది, దానితో ప్రయోజనము పొందక పోవడం వారి తప్పిదమే. అయినను ప్రతి వస్తువుకు మాలము పరమేశ్వరుడని, అతను లేనిదే ఏదియును తనంతట తానే లేదని

వారు నమ్ముతారు. వేదాల బోధ ఇదే కావచ్చును. దానిని సనాతన ధర్మము వారు ఇప్పటికి మరచిపోలేదు. అడవులకు వెళ్లి చాలా కఠినమైన ఆసనాలు చేసిన ఋషులు, మునులకు వేదాల జ్ఞానము లభించినదని తెలుస్తుంది. అందుకే వారు ఆర్య సమాజుల వలె ఆత్మలను, ప్రాణాలను వాటికంతట అవే ఆది నుండి వున్నట్లు నమ్మరు. ప్రతి వస్తువులు పరమేశ్వరుని ద్వారా అనగా అతని వాక్కులతో పుట్టినట్లు వారి విశ్వాసమని వారి రచనల ద్వారా బహిర్గతమవుతుంది. ఇదే విశ్వాసమును ఇస్లాం సూచిస్తుంది. సౌ సియానె ఇక్కోమత్ మూర్ఖ్ ఆపూ అప్నీ (ఇదొక సామెత. దీని భావము ఇట్లు గలదు. అనగా వంద మంది బుద్ధిమంతులు ఒకే విధంగా ఆలోచిస్తారు. కాని మూర్ఖులు వివిధ రకాలులుగా ఆలోచిస్తారు.) వారు గౌరవనీయ ఆర్యుల వలె కేవలం నోటి మాటలు, అతిక తెలివిపై ధర్మమును ఆధారపెట్టరు. యదార్థమే మనగా ఆసనాలు, కఠోర శ్రమతో స్మరించి, జపించి మనస్ఫూర్తిగా తమ పరమేశ్వరుణ్ణి అన్వేషిస్తారు. అడవులకు వెళ్లి చాలా కష్టపడుతారు, తమ శరీరములను ఎండబెట్టుకుంటారు. ఏకాంతములో తమ పరమేశ్వరుని ఆప్యాయతను అన్వేషిస్తారు. అడవులకు వెళ్లి ఆసనాల ద్వారా చాలా కఠోర శ్రమలకు పాల్పడుతారు. ఉపవాసముల ద్వారా తమ శరీరములను ఎండబెట్టు కునే వారు. ఏకాంతములో తమ పరమేశ్వరునిని స్మరిస్తారు. అప్పుడు ఆది నుండి వివిధ భాషలలో పరమేశ్వరుడు, గాడ్, దేవుడు, అల్లాహ్ అనబడు ఆ ఆది కాంతి వారిపై ప్రత్యక్షమగును. దివ్యవాణి, సువార్తవాణి కేవలం వేదాల వరకే పరిమితమని, భవిష్యత్తులో మానవునిపై దైవవాణి ద్వారము మూసివేయబడినదని, తాళం వేయబడినదని వారెన్నటికి నమ్మేవారు కాదు. వాస్తవానికి

దేవుడు వారితో సంభాషించేవాడు, పరోక్ష విషయములు వారికి తెలిపేవాడు. నిజమేమనగా దేవుని అన్వేషితులు అతని మార్గములో మరణిస్తున్నారు, అతని కొరకు సర్వము త్యాగము చేస్తున్నారు. అయినను దేవుడు వారిని పట్టించుకోకుండా, విస్మరించినచో, తనని వారిపై ప్రత్యక్షము కాకుండా గుప్తముగా వున్నచో, కనీసం పిలుపు కూడ ఇవ్వనిచో అన్వేషితులు సజీవంగానే ప్రాణాలు కోల్పోతారు. ప్రపంచమును పరమేశ్వరుని కొరకు త్యాగము చేసినను దేవుడు లభించనిచో వారి కంటే పరమ దురదృష్టవంతులు ఇంకెవ రుంటారు. ఇరు ప్రపంచములను కోల్పోయారు. కాని ఒక మిత్రుడు తన మిత్రునితో ఇలా చేయగలడా! ఎన్నటికి చేయడు. 'దోస్తీమేఁ దీ సతీహూఁ" అనగా స్నేహములో రెండు త్యాగములు వున్నాయనే సామెత ప్రసిద్ధి చెందినది. ఒక వ్యక్తి బాహ్య ప్రేమలో బంధించబడి ఒక కాలము వరకు బాధ, నొప్పితో రాత్రింబవళ్లు తమ ఆరాధ్య దైవమును లోలోపలే తన వైపు ఆకర్షించును. అప్పుడు ఈ ప్రేమ నిస్వార్థమైనచో ఇంకా ఏమియును తెలియని, సమాచారము అందని అతని ప్రియుని హృదయముపై అకస్మాత్తుగా ఒక ప్రేమపు అగ్ని రవ్వ పడును. అనంతరం ఆ ప్రియుడు సైతం అతని బాధలో పాల్గొంటాడు. ఒక రకంగా ఆ ప్రేమికుని రాంత్రింబవళ్ల బాధలు, దుఃఖములు ఆ ప్రియునిపై మంత్రముగా పని చేస్తాయి. అప్పుడు అతని హృదయము అతని వైపు ఆకర్షింపబడును. తెలియని కారణముల వలన ఈ వ్యక్తి నన్ను ప్రేమిస్తున్నాడనే విషయము అతని హృదయములో నాటుకుపోతుంది. మనసులో ఆలోచన వరకు మాత్రమే పరిమితం కాక అతని ఖైదీగా మారుతాడు. ఒకరి మనసు మరొకరి మనసుతో కలిసి పోతుంది. అనగా వారిద్దరు ఒక్కరైపోతారు. ఒక ప్రేమికుడు తన ప్రేమను వేలాది ముసుగులలో

దాచిపెట్టినను అతని ప్రియునికి అతని ప్రేమ గురించి తెలిసి పోతుంది. ప్రజలు కూడ పరిశోధకుల వలె వారి గురించి తెలుసు కుంటారు. ఈ ఇద్దరు పరస్పరం ప్రేమానురాగాలు కలిగి వున్నారని ప్రజలు తెలుసుకుంటారు. ఆ ప్రేమ పవిత్రమైనచో, ఎలాంటి దురుద్దేశము, మానసిక కోరిక లేనిచో ఈ ఇద్దరని ఎంతటి స్థాయికి చేర్చుననగా ఒకరు మరొకరి వైపు ఆకర్షింపబడుతారు. చూడనిదే వుండలేరు. ఇలాంటి ఆకర్షణ ఎక్కడి నుండి, ఎందుకు కలిగినదో వారికి అర్థము కాదు. చివరికి పరస్పరం మాట్లాడి, ఒకరు మరొకరిని ఒక చూపు చూసి ఆనందము పొందాలని వారి పవిత్ర హృదయములు ఆశిస్తాయి. మరణించినా ఫర్వా లేదు కనీసం ఒక మాట మాట్లాడాలని వారి మనసు కొట్టుకొనును. సారాంశమేమనగా ఇది బాహ్య ప్రేమ ఫలితం. కనీసం సంభాషించాలనే కోరిక కలుగును. పరమేశ్వరుని ప్రేమికునికి కనీసం ఇంతటి భాగ్యము కూడ ఇచ్చు వాగ్దానము చేయని మతముపై శాపము. అనగా ఒక మానవుని ప్రేమికుడు తన ప్రియునితో సంభాషించగలడు. విచారము! వీరు ఇటువంటి విశ్వాసము కలిగి లేనే లేరు. కాని సంభాషించగల ఈ స్థాయి నుండి వేదాలు మానవుణ్ణి దూరముంచదలచినట్లు మేము ఒప్పుకోలేము. వాస్తవానికి ఇవి ఈ ప్రజల తప్పిదాలే కాని వేదాల తప్పిదము కాదు. దేవునితో కలిపి, సంభాషించే అభిరుచి ప్రసాదించగల ధర్మమే నిజమైన ధర్మము. లేనిచో మలినముతో కూడిన పెండలో చేయ్యి పెట్టడం తప్ప మరేమి కాదు.

ధర్మమును పరిశీలించుటకు **రెండవ పద్ధతి** ఏమనగా సత్యమైన ధర్మము దేవునితో కలుపుతుంది. ఇలాగే జాతీలో పవిత్రతను ఏర్పాటు చేయును. ఆర్య సమాజ్ దేవునితో కలుపదని

మేము ఇంతకు ముందే వ్రాసినాము. కనీసం పుట్టించబడినందుకు ప్రతి ఆత్మకు పరమేశ్వరునితో వుండే సంబంధమును కూడ వారు నిరాకరిస్తారు. నియోగ్ బోధనతో పవిత్రత ఆదర్శము విధితమే. అద్భుతం ఓ సనాతన ధర్మం! నువ్వు ప్రతి ప్రాణికి, ప్రతి ఉనికికి పరమేశ్వరునితో వున్న సంబంధమును అర్థము చేసుకున్నావు, నియోగ్ వంటి మలిన విశ్వాసమును తమలో చేర్చుకోలేదు. నేను సత్యా సత్యముగా తెలుపుతున్నాను. నువ్వు మరొక్క అడుగు ముందుకేసి విగ్రహారాధనను పూర్తిగా విడిచిపెట్టినచో పరమేశ్వరుని ప్రేమలో లీనమైన దైవముతో కలిసిన జోగుల వలె అయిపోతావు, దేవునికి మరింత సమీపమున చేరుతావు. ఫలితముగా ఆర్యులకు పోటీగా ప్రతి మైదానములో నీకు విజయము లభించును. వారు ఒక్క మార్గము గుండా పోటీకి వత్తురు, ఏడు మార్గముల గుండా పారిపోవుదురు. జోగులు ప్రేమాగ్నిలో దహనమైపోతారనే విషయము ఏదో క్రొత్త విషయం కాదు. పరమేశ్వరుడు తప్ప ప్రతిది శూన్యమనే విశ్వాసం గలదు.

సత్యమైన ధర్మమును పరిశీలించుటకు గల **మూడవ పద్ధతి** ఏమనగా అది ఎంత వరకు ప్రాపంచిక మలినము నుండి విడిపించును, దేవుని వద్దకు చేర్చును, అతనికి పవిత్ర ఉనికిని చూపించును. కావున ఈ స్థాయి ఆర్య మతమునకు లభించనే లభించ లేదు. అందుకే వారికి దూషణలు, తిట్లు, అవమానము తప్ప మరేమి వారికి లభించ లేదు. స్వయంగా వారి సూత్రములు పరమేశ్వరుని గురించి పవిత్రముగా లేదు, జాతీ పవిత్రత గురించి పవిత్రముగా లేదు. దైవ మిత్రులకు లభించే శుభముల నుండి కొంత భాగము వారిలో లేదు. పరమేశ్వరుని శక్తిహీనత, నియోగ్ గురించి గల ఆర్య సమాజీల ఈ రెండు సూత్రములను రద్దు

చేయుటకు, ఖండించుటకు ఖాదియాన్‌లోని సనాతన ధర్మ ప్రజలు ఒక సభ నిర్వహించాలని ఆశిస్తున్నట్లు నేను విన్నాను. నా దృష్టిలో ఇతర నగరముల సనాతన ధర్మ ప్రజలు వీరికి సహకరించవలెను. ప్రస్తుత పరిస్థితులలో మేము సముచితముగా భావించినచో వీరి సహకారములో మేము కూడ పాల్గొనెదము.

ఇట్లు

విధేయులు

**మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ**